విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 8.00am | విజేత 70ఎంఎం - బోరబండ 8.00am
మల్లిఖార్జున ఎ/సి - కూకట్‌పల్లి 7.30am | భుజంగ 70 - జీడిమెట్ల 11.00,2.00
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 8.00am | శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి 8.00am

SRIMATHA CREATIONS RELEASE 9396820630

ఈనెల 16న బ్రహ్మాండమ్మైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్
సినీ ప్లానెట్ - కొంపల్లి | ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | అట్రియమ్ - గచ్చిబౌలి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | గలేరియా - పంజాగుట్ట | ఎస్2 సోను - మల్లాపూర్
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | ఐకాన్ - హైటెక్‌సిటీ | జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | పివిఆర్ - ఎర్రమంజిల్ | జిఎస్ఎమ్ - మదీనగూడ
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | పివిఆర్ - ముసారాంబాగ్ | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
ఆర్.కె. - బంజారాహిల్స్ | ప్రెస్టేజ్ మాల్ - గచ్చిబౌలి | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఎస్2 70ఎంఎం - వరంగల్ | వేణు మాల్ ఎ/సి - నిజామాబాద్ | మరియు మీ అభిమాన థియేటర్లలో
SKML MOTION PICTURES (GANESH BHARI) 9296509333

MASSIVE RESPONSE నేడే చూడండి



సప్తగిరి 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 10.45,2.00,5.45,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

వెంకటరమణ/పద్మావతి ఎ/సి - కాచిగూడ 2.45,6.15 | భ్రమరాంబ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,6.30 | తారకరామ 70ఎంఎం ఎ/సి - ఇసిఐఎల్ 2.15,9.15
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15 | భుజంగ 70ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00 | శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట్ 11.15,2.15,6.00,9.00
విజేత 70ఎంఎం ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00 | ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 11.00,6.05 | ముక్తా ఎ2 లక్ష్మి ఎ/సి - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం 11.00,6.00 | శ్రీలక్ష్మి ఎ/సి - కర్మన్‌ఘాట్ 2.30,9.30 | వర్తకి 70ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.15,7.35,10.50 | జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.00,1.10,7.45,11.00 | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.25,1.25,4.25,7.25,10.30 | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.00,1.00,4.00,7.00,10.00
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,1.15,7.45,11.00 | ఎం.పి మాల్ - కాచిగూడ 10.00,1.10,7.35,10.50 | ఏషియన్ సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45,4.40,7.35,10.50 | మూవీటైమ్ - అమీర్‌పేట 10.00,4.15,7.20,10.30
ఆర్.కె. - బంజారాహిల్స్ 1.20,7.45 | జిఎస్ఎమ్ - మదీనగూడ 10.00,1.15,7.45,11.00 | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00,1.55,4.30,7.40,10.30 | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.30,1.30,4.30,10.30
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.20,4.20,7.35,11.00 | నెక్సస్ సత్వ - కవాడిగూడ 10.00,1.15,4.30,7.45,11.00 | ఏషియన్ రాధిక - కాప్రా 4.40,7.40,10.35 | స్కై మాల్ - సన్నత్‌నగర్ 11.00,5.00,10.30
గలేరియా - పంజాగుట్ట 10.00,1.05,7.35,10.50 | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.15,1.30,7.25,10.40 | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 11.00,1.20,4.40,10.30 | టివోలి - సికింద్రాబాద్ 10.50,4.40,10.40
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.00,7.40,10.55 | మంజీరామాల్ - కూకట్‌పల్లి | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 11.00,1.45,7.45,10.45 | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 10.30,1.40,10.30
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.00,12.45,7.20,10.35 | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.15,1.20,7.15,10.30 | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.00,9.15
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 1.10,7.35,10.40 | మంత్రామాల్ - అత్తాపూర్ | మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 10.20,1.30,7.20,10.25 | షా షహెన్‌షా - చింతల్ 11.15,2.45,6.15,9.45
ప్రెస్టేజ్ మాల్ - గచ్చిబౌలి 10.00,7.40,10.55 | సుధా - శాలిబండ | మిరాజ్ సినిమాస్ - చందానగర్ 10.00,1.10,7.30,10.40 | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.50,6.30,9.40
అట్రియమ్ - గచ్చిబౌలి 10.05,7.35,10.50 | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | లక్ష్మీనరసింహ - మియాపూర్ 1.05,7.50 | మూవీమ్యాక్స్ - మౌలాలి 10.30,1.00,7.30
ఎస్2 సోను - మల్లాపూర్ 10.00,4.20,7.35,10.50 | ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 2.45,8.15 | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | జె.పి.సినిమాస్ - చందానగర్ 10.30,1.25,4.30,7.40,10.35
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.25,1.25,7.40,10.25
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.25,1.25,4.35,7.35,10.30

వరంగల్: ఎస్2 - వరంగల్, రామ్ ఎ/సి - వరంగల్, అమృత ఎ/సి - హన్మకొండ, శ్రీదేవి - హన్మకొండ, దేవి ఎ/సి - జనగాం, లక్ష్మి 70 - మహబూబాబాద్, శాంతి ఎ/సి - మర్రిపెడ, జయ డీలక్స్ - పరకాల
ఖమ్మం: కెపిఎస్ ఎ/సి - ఖమ్మం
పూర్ణ - కొత్తగూడెం, సాయిబాలాజీ - సత్తుపల్లి, సత్యభాస్కర్ - మణుగూరు, లలిత 70 ఎ/సి - ఇల్లందు, శాంతి 70 ఎ/సి - మధిర, శాంతి 70 ఎ/సి - పాల్వంచ
కరీంనగర్: ప్రతిమ ఎ/సి - కరీంనగర్, శ్రీనివాస - కరీంనగర్, స్వామి అశోక - గోదావరిఖని, శ్రీనివాస ఎ/సి - జగిత్యాల, సంగీత ఎ/సి - పెద్దపల్లి, కిన్నెర 70 ఎ/సి - కోరుట్ల, హరిహర - జమ్మికుంట, విమల్ 70ఎంఎం - సిరిసిల్ల, శ్రీరాజరాజేశ్వరి - వేములవాడ
నిజామాబాద్: విజయ - నిజామాబాద్, దీప్తి - నిజామాబాద్, వేణు మాల్ - నిజామాబాద్, ప్రియా డీలక్స్ - కామారెడ్డి, జీవన్‌రెడ్డి - ఆర్మూర్, వెంకటేశ్వర 70 - బాన్సువాడ
మహబూబ్‌నగర్: వెంకటేశ్వర - మహబూబ్‌నగర్, పరమేశ్వర - షాద్‌నగర్, సాయిరాం - అచ్చంపేట, శ్రీనివాస ఎ/సి - వనపర్తి, సినిమాస్ - గద్వాల్, వెంకటరమణ - జడ్చర్ల, రామకృష్ణ - నాగర్‌కర్నూలు, అశోక ఎ/సి - కల్వకుర్తి, వెంకటేశ్వర (స్క్రీన్ 2) - ఆమనగల్
నల్గొండ: నటరాజ్ - నల్గొండ, సత్య ఎ/సి - సూర్యాపేట, తిరుమల - సూర్యాపేట, విష్ణురాం ఎ/సి - కోదాడ, రాఘవ 70 - మిర్యాలగూడ, విక్రోస్ 70 - మిర్యాలగూడ, భద్రాద్రి 70 - భువనగిరి, వెంకటేశ్వర - దేవరకొండ, అంజిరెడ్డి - చౌటుప్పల్, శ్రీనివాస - హుజూర్‌నగర్, వెంకటేశ్వర - నకిరేకల్
ఆదిలాబాద్: నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్, జెమిని - మంచిర్యాల, దేవి ఎ/సి - సిసెస నర్సాపూర్
మెదక్: సాయిదత్త 35 - మెదక్, శ్రీనివాస - సిద్దిపేట, నటరాజ్ ఎ/సి - సంగారెడ్డి, సినీమ్యాక్స్ - జహీరాబాద్, తిరుమల ఎ/సి - గజ్వేల్
రంగారెడ్డి: సినీమ్యాక్స్ - వికారాబాద్, తిరుమల - తాండూరు, భవాని 70 - పరిగి
రాయచూర్: పద్మనాభ - రాయచూర్, మిరాజ్ సినిమాస్ - రాయచూర్, చంద్రహాస్ - గంగావతి, శరణబసవేశ్వర - సింధనూరు, పద్మావతి ఎ/సి - కర్గి, అపూర్వ ఎ/సి - మస్కి

రాష్ట్రంలో 17 ఎంపీ స్థానాలూ బీజేపీవే

- ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు
- మూడోసారి మోదీ ప్రధాని కావడం ఖాయం
- కరీంనగర్ ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

మల్యాల, ఫిబ్రవరి 10: రాష్ట్రంలో రాజకీయ సమీకరణలు పూర్తిగా మారనున్నాయని లోక్‌సభ ఎన్నికల్లో హైదరాబాద్ స్థానంతో పాటు రాష్ట్రంలోని 17లోక్‌సభ స్థానాలనూ బీజేపీ గెలుచుకుంటుందని కరీంనగర్ ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో చేపట్టిన ప్రజాహిత యాత్ర ప్రారంభానికి ముందు బండి సంజయ్ కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. యాత్ర విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజలను మోసం చేశాయన్నారు. తెలంగాణ ప్రజలు రాముని వారసులని రామున్ని నమ్ముకున్న పార్టీకే వాళ్లంత ఓట్లు వేస్తారని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నింటా ప్రజలను మోసం చేయగా వారి పేరు చెబుతూ కాంగ్రెస్ ప్రభుత్వం టైమ్ పాస్ చేయాలని చూస్తుందని సంజయ్ విమర్శించారు. బీజేపీ యాత్రలపై సంజయ్ మాట్లాడుతూ ప్రజాసమస్యలు తెలుసుకొని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి పాటుపడుతామన్నారు. అందుకే ఏడాది క్రితం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా రాష్ట్రంలో 1600 కి.మీ మేర ప్రజా సంగ్రామ యాత్రను చేశానన్నారు. నిరుద్యోగ, రైతుల సమస్యల కోసం పోరాడినట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రజాహిత యాత్ర ద్వారా కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గం మొత్తం ప్రధాని నరేంద్ర మోదీని మూడోసారి ప్రధానమంత్రిని చేయడం కోసం ప్రజలను కోరనున్నట్లు వివరించారు. కరోనా సమయంలో ప్రపంచం అతలాకుతలం అయినప్పటికీ మన దేశం సుస్థిరంగా ఉండడం, ప్రజలందరికీ ఉచితం కొవిడ్ టీకాలను అందించిందని అలాగే వివిధ దేశాలకు సరఫరా చేసిందని అన్నారు.

● దేవుళ్లకు బీఆర్ఎస్ ప్రభుత్వం శఠగోపం

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ దేవుళ్లతో పాటు దేవుళ్లను నమ్ముకున్న భక్తులను కూడా మోసం చేశాడని బండి సంజయ్ ఆరోపించారు. వేములవాడకు రూ.500 కోట్లు, కొండగట్టుకు రూ.100 కోట్లు అని వాటిని ఇవ్వకుండా ఆయా దేవుళ్లకు శఠగోపం పెట్టారని విమర్శించారు. తాను ప్రసాద్ పథకంలో వేములవాడ, కొండగట్టులను చేర్చడానికి చర్యలు తీసుకుంటే బీజేపీకి పేరు వస్తుందనే నెపంతో బీఆర్ ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. ఆయన వెంట నాయకులు బింగి వేణు, నేరెళ్ల శ్రావణ్, వెంకటస్వామి, జనగాం రాములు, కొక్కెర మల్లేశం యాదవ్, కెల్లెటి రమేష్, సామ మహిపాల్‌రెడ్డి, రాజు పాల్గొన్నారు


భీమారంలో స్థానికులతో మాట్లాడుతున్న బండి సంజయ్


కొండగట్టులో పూజలు చేస్తున్న ఎంపీ బండి సంజయ్

● మోదీ గెలిస్తే రామరాజ్యం..

మేడిపల్లి: మోదీ మళ్లీ గెలిస్తే రామరాజ్యం వసుందని, కాంగ్రెస్ గెలిస్తే ఇటలీ అవుతుందని ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. ప్రజాహిత యాత్రను శనివారం మేడిపల్లిలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ దేశ ప్రజలు కలలో కూడా ఊహించని విధంగా అయోధ్యలో రాముడి గుడి నిర్మించామన్నారు. రామ భక్తులు రాముడిని నమ్మే పార్టీకే ఓటువేయాలని కోరారు. రాముడి అక్షింతలను రేషన్ బియ్యం అన్న కాంగ్రెస్ వాళ్లు పీవీ నర్సింహరావుకు భారత రత్న ప్రకటిస్తే కనీసం అసెంబ్లీలో కృతజ్ఞత తీర్మానం చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటే ఐదు లక్షల కోట్ల రూపాయలు కావాలన్నారు. కానీ బడ్జెట్‌లో 53 వేల కోట్ల రూపాయలు కేటాయించారన్నారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ పార్టీ గల్లంతు అవుతుందని జోస్యం చెప్పారు. తనకు హాని చేయాలని తాంత్రిక పూజలు చేసిన నాయకుడు కేసీఆర్ అని, ఎదుటి వారి నాశనం కోరేవారు తమకి తామే పతనం అవుతారన్నారు. ప్రజా సేవ కోసం నిరంతరం పనిచేస్తూ ప్రజాసమస్యలపై ప్రజా సంగ్రామ యాత్ర చేస్తే కేసీఆర్ తనపై 100 పైగా కేసులు పెట్టి రెండు సార్లు జైలులో వేయించాడని ఆవేదన వ్యక్తం చేశారు. వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి 590 కోట్ల 91 లక్షలు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు. ప్రజాహిత యాత్ర మేడిపల్లితో పాటు కొండాపూర్, మీదుగా బీమారం మండలానికి చేరుకుంది.అయన వెంట చెన్నమనేని డా. వికాస్‌రావు, జిల్లా అధ్యక్షుడు సత్యానారాయణ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కరండ్ల మధుకర్, సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, పార్ల మెంటు కన్వీనర్ ప్రవీణ్‌రావు, కో కన్వీనర్ దశరథరెడ్డి, మండల అధ్యక్షులు ముంజ శ్రీనివాస్‌గౌడ్, అన్నడి జలపతిరెడ్డి, జగన్‌రెడ్డి, నారాయణరెడ్డి, మహేందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, ధర్మరెడ్డి, రాజు, మధు, గణేష్, సత్యనారాయణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

భీమారం: మోదీ పాలనలో దేశం సుభిక్షంగా ఉంటుందని ఎంపీ బండి సంజయ్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం రాత్రి ప్రజాహిత యాత్రలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలం లోని ఊరూరా తిరుగుతూ గడప గడపకు తిరిగి మోదీ ప్రభుత్వం అంది స్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రజలు, పిల్లలతో సెల్ఫీలు దిగుతూ, వృద్ధులను పలుకరిస్తూ యాత్రలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కథలాపూర్: మండలంలోని బొమ్మెన, తక్కళ్ళపల్లి, సిరికొండ గ్రామాల్లో ఎంపీ బండి సంజయ్‌కుమార్ ప్రజాహిత పాదయాత్ర నిర్వహించారు. వీధుల వెంట తిరుగుతూ చిన్నారులు, మహిళలు, వృద్ధులకు కరచాలనం చేశారు. స్థానికంగా ఉన్న అంబేద్కర్, శివాజీ విగ్రహాలకు పూలమాలలు వేశారు. రాత్రి మండలంలోని సిరికొండలో బస చేశారు. నియోజకవర్గ నాయకుడు చెన్నమనేని వికాస్‌రావు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు కొడిపల్లి గోపాల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కంటె సత్యనారాయణ, మాజీ అధ్యక్షుడు రాచమడుగు వెంకటేశ్వర్‌రావు, పిడుగు ఆనందరెడ్డి, పిడుగు ప్రతాప్, కొనైడ్డి జలందర్‌రెడ్డి, బద్రి సత్యం, ఎడ్మల వినోద్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

30క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత


మాట్లాడుతున్న ఏసీపీ జీవన్‌రెడ్డి

హుజూరాబాద్, ఫిబ్రవరి 10: పేదలకు బియ్యం పంచాల్సిన రేషన్ డీలరే బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నట్లు ఏసీపీ జీవన్‌రెడ్డి తెలిపారు. హుజూరాబాద్ పోలీస్ స్టేషన్లో శనివారం ఆయన విలేకరులకు వివరాలు వెల్లడించారు. హుజూరాబాద్ మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన రేషన్ డీలర్ సహన సుల్తానా ఆమె భర్త రహీం సహకారంతో 30 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని కామారెడ్డికి చెందిన బ్రోకర్‌కు విక్రయించేందుకు కరీంనగర్‌కు చెందిన రేవెల్లి అనిల్‌కుమార్‌తో ఒప్పందం కుదుర్చుకున్నారని తెలిపారు. మహేంద్ర ట్రాలీ వాహనం ద్వారా డ్రైవర్ రేవెల్లి జంపయ్యకు అప్పగించగా అప్పటికే మాటు వేసి రాజపల్లి గ్రామం వద్ద ఉన్న ఎస్ఐ సాంబయ్యగౌడ్‌కు అనుమానం వచ్చి వాహనాన్ని ఆపి తనిఖీ చేశారన్నారు. దానిలో పైన ఖాళీగా అన్ని సంచులు లోపల రేషన్ బియ్యం సంచులు పెట్టి తరలిస్తున్నట్లు గుర్తించారన్నారు. డ్రైవర్‌ను, వాహనం వెంట ఉన్న డీలర్ భర్త రహీముద్దీన్‌ను అదుపులోకి తీసుకొని విచారించామని చెప్పారు. కరీంనగర్‌కు చెందిన రేషన్ బియ్యం బ్రోకర్ రేవల్లి అనిల్ డీలర్ వద్ద 16 రూపాయలకు కొనుగోలు చేసి వాహనం ద్వారా సిరిసిల్ల మీదుగా కామారెడ్డికి తరలించి కిలోకు రూ. 21విక్రయిస్తున్నాడని తెలిపారు. ఇలా గత కొన్ని రోజులుగా రేషన్ బియ్యం దందా నడిపిస్తున్నట్లు నిందితులు పోలీసుల విచారణలో తెలిపారన్నారు. అనిల్‌కుమార్ కారులో ముందు వస్తు పోలీసుల తనిఖీలను పరిశీలి స్తున్నాడని చెప్పారు. వెనుక బియ్యం డ్రైవర్‌కు సమాచారం ఇస్తూ గుట్టు చప్పుడు కాకుండా తరలించి విక్రయిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. పీడీఎస్ బియ్యం విక్రయించిన చెల్పూర్ రేషన్ డీలర్ సహన సుల్తానా, అందుకు సహకరించిన రహీం, ట్రాలీ డ్రైవర్ అనిల్‌కుమార్‌లతో పాటు మరో ముగ్గురు రేషన్ బియ్యం బ్రోకర్లపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి నుంచి సెల్‌ఫోన్, రూ. 10వేల నగదు, మహేంద్ర ట్రాలీ వాహనాన్ని సీజ్ చేశామన్నారు. రేషన్ బియ్యాన్ని పట్టుకున్న ఎస్సై సాంబయ్య, సిబ్బంది అవినాష్, కుమార్, మొండయ్యను ఏసీపీ అభి నందించారు. సమావేశంలో టౌన్ ఇన్‌చార్జీ సీఐ సంతోష్‌కుమార్, ఎస్సై సాంబయ్య పాల్గొన్నారు.

సింగరేణి పీఆర్‌వోకు జర్నలిజంలో డాక్టరేట్

కరీంనగర్ (ఆంధ్రజ్యోతిప్రతినిధి)/గోదావరిఖని, ఫిబ్రవరి 10: సింగరేణిలో పీఆర్‌వో పనిచేస్తున్న శ్రీరాముల శ్రీకాంత్‌కు జర్నలిజంలో డాక్టరేట్ లభించింది. నిజామాబాద్‌లో తెలంగాణ విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రకటించింది. రోల్ ఆఫ్ సోషల్ మీడియా ఇన్ సోషల్ అండ్ పొలిటికల్ మూమెంట్స్ ఏ కేస్ స్టడీ ఆఫ్ తెలంగాణ మూమెంట్ అన్న అంశంపై ఇఫ్లూ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రాజారాం పర్యవేక్షణలో శ్రీకాంత్ పరిశోధన చేశారు. సామాజిక, రాజకీయ ఉద్య మాల్లో సోషల్ మీడియా బలమైన పాత్ర పోషిస్తుందని, ముఖ్యంగా తెలంగాణ ఉద్యమంలోని సోషల్ మీడియా పాత్ర ఎక్కువ ఉందనే విషయాన్ని తన పరిశోధన పత్రంలో సమర్పించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కాపువాడకు చెందిన శ్రీకాంత్ ఎంఎస్‌సీ(ఎలక్ట్రానిక్స్), ఎంబీఏ, ఎంసీజే, ఎంఎస్‌డబ్ల్యూ పూర్తి చేశాడు. ఎనిమిదేళ్లుగా సింగరేణి కాలరీస్‌లో వెల్ఫేర్ ఆఫీసర్‌గా, పర్సనల్ అధికారిగా పనిచేస్తున్న శ్రీకాంత్ ప్రజాసంబంధాల అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జీఎం కోఆర్డినేషన్ చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ సురేష్, తదితరులు శ్రీకాంత్‌ను అభినందించారు.


శ్రీకాంత్‌ను అభినందిస్తున్న చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్

ఏటీఎంను కొల్లగొట్టిన దుండగులు

- రూ.27.75లక్షల నగదు అపహరణ
- మరో ఏటీఎంలో చోరీకి యత్నం
- సెక్యూరిటీ అలర్ట్ సమాచారం ఇవ్వడంలో జాప్యం
- రంగంలోకి పోలీస్ బృందాలు


సీసీ కెమెరాకు స్ప్రే చేస్తున్న దుండగుడు, ఏటీఎంను గ్యాస్ కట్టర్‌తో తొలగింపు

కోల్‌సిటీ, ఫిబ్రవరి 10: రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో శుక్రవారం అర్ధరాత్రి తరువాత ఏటీఎం దోపిడీ దొంగలు తెగబడ్డారు. రెండు ఏటీఎంలలో చోరీకి యత్నించారు. ఎఫ్‌సీఐ గౌతమినగర్‌లోని హనుమాన్ దేవాలయం పక్కన ఎస్‌బీఐ ఏటీఎంను ధ్వంసం చేసి 27.75లక్షల నగదును ఎత్తుకెళ్లారు. గోదావరిఖని గంగానగర్‌లోని రాజీవ్ రహదారి పక్కన ఎస్‌బీఐ ఏటీఎంలో చోరీకి యత్నించి విఫలమయ్యారు. శుక్రవారం అర్ధరాత్రి 1.30గంటలకు రాజీవ్ రహదారి పక్కన గంగానగర్‌లోని ఎస్‌బీఐ ఏటీఎంలోకి మంకీ క్యాప్ ధరించి స్ప్రే, కట్టర్‌లతో చొరబడిన దొంగలు సీసీ కెమెరాలకు స్ప్రే చేశారు. అనంతరం ధ్వంసం చేసే ప్రయత్నం చేయగా వాహనాల కదలికలు ఉండడంతో విరమించుకున్నారు. అర్ధగంట వ్యవధిలో ఎఫ్‌సీఐ గౌతమినగర్‌లోని ఎస్‌బీఐ ఏటీఎంలోకి చొరబడిన దొంగలు సీసీ కెమెరాలకు స్ప్రే చేసి ఏటీఎంను గ్యాస్ కట్టర్‌తో కట్ చేశారు.అందులో ఉన్న రూ.27.75లక్షలను ఎత్తుకెళ్లారు. ఏటీఎం సెక్యూరిటీ అలర్ట్ సిస్టం కు సమాచారం వెళ్లింది. ముంబైలో ఉన్న ఈ సెక్యూరిటీ అలర్ట్ విభాగం దోపిడీ జరిగిన గంట తరువాత రామగుండం పోలీసులకు సమాచారం ఇచ్చింది. దీంతో పోలీసులు రంగంలోకి దిగారు. శనివారం తెల్లవారుజాము 3గంటలకు గోదావరిఖని ఏసీపీ తులా శ్రీనివాసరావు, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ జీవన్ ఘటన స్థలాన్ని పరిశీలించారు. సీసీ ఫుటేజీ, ఇతర వివరాలను సేకరించారు.

● రెక్కీతోనే చోరీ..

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఏటీఎంను కొల్లగొట్టిన ముఠా రెక్కీతోనే చోరీకి పాల్పడినట్టు తెలుస్తుంది. ఏటీఎంలలో పలు ప్రైవేట్ సంస్థలు నగదు నింపే కాంట్రాక్టు తీసుకున్నాయి. హిటాచి సంస్థ బసంత్‌నగర్‌లోని ఎస్‌బీఐ చెస్ట్ బ్యాంకు నుంచి శుక్రవారం రూ.30లక్షలు తీసుకువచ్చి గౌతమినగర్‌లోని ఎస్‌బీఐ ఏటీఎంలో లోడ్ చేసింది. సాధారణంగా సాయంత్రం పూట సంబంధిత ఏజెన్సీలు ఏటీఎంలలో నగదు పెడతాయి. బ్యాంకుల సమయం వరకు ప్రజలు తమ అవసరం మేరకు వినియోగించుకునే అవకాశం ఉంటుంది. ఎఫ్‌సీఐ గౌతమినగర్‌లో చోరీకి పాల్పడిన ముఠా గతంలో ఈ తరహా చోరీలకుపాల్పడిన ముఠాగా అనుమానిస్తున్నారు. గంగానగర్‌లో ఏటీఎం రాజీవ్ రహదారి పక్కన ఉండడం, వాహనాలు, జనం కదలికలు ఉండడంతో దాన్ని విర మించుకున్నారు. తరువాత అర్ధగంట వ్యవధిలో గౌతమినగర్‌లో ఘటనకు పాల్పడ్డారు. వీరు వాహనంలో వచ్చినట్టు భావిస్తున్నారు. ఒక కారు గౌత మినగర్ రోడ్డు పక్కనే నిలిపి ఉండడం, వాహనాలు వచ్చే సమయంలో పార్కింగ్ లైట్లు వేసినట్టు గుర్తించారు. ఘటన జరిగిన కొద్ది సమయం ముందు పోలీస్ పెట్రోలింగ్ వాహనం అక్కడి నుంచి వెళ్లినట్టు తెలుస్తుంది.

● సెక్యూరిటీ లేదు.. అలర్ట్ సిస్టమూ లేదు..

గతంలో ఏటీఎంలలో ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందిని నియమించే వారు. ఇప్పుడు సెక్యూరిటీ సేవలను నిలిపివేశారు. దీనికి తోడు ఎక్కడైనా ఏటీఎంలు ధ్వంసం చేసినా, చోరీ చేసినా ముంబైలోని సెక్యూరిటీ అలర్ట్ విభాగానికి సమాచారం వెళుతుంది. క్షణాల్లో సంబంధిత పరిధిలోకి వచ్చే పోలీసులకు సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. శనివారం తెల్లవారుజామున గౌతమినగర్‌లో ఏటీఎం చోరీ ఘటన తరువాత గంటసేపటికి కానీ పోలీసులకు సమాచారం అందలేదు. దీంతో నిందితులను పట్టుకోలేకపోయారు. ఏసీపీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా టీములు నిందితుల కోసం గాలిస్తున్నాయి. ఏటీఎంలో డబ్బులు లోడ్ చేసే హిటాచి సంస్థ ప్రతినిధి రమేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నాణ్యమైన ఓటరు జాబితాయే లక్ష్యం

- కలెక్టర్ అనురాగ్ జయంతి



మాట్లాడుతున్న కలెక్టర్ అనురాగ్ జయంతి

సిరిసిల్ల కలెక్టరేట్, ఫిబ్రవరి 10 : నాణ్యమైన ఓటరు జాబితాయే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. ఓటరు జాబితాలో సవరణలు, మీ సేవ అప్లికేషన్లు పెండింగ్, కోర్టు కేసులు, ప్రభుత్వ భూముల వివరాలపై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లాలోని ఆర్డీవోలు, తహసీల్దార్లతో మాట్లాడారు. ఓటరు జాబితాలో డూప్లికేట్ ఓట్, పుట్టిన తేదీ తప్పుగా పడిన వారి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఫామ్ - 7 తీసుకొని సవరణలు చేయాలని, వాటిని ఆన్‌లైన్‌లో ఈ నెల 15వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. కుల, ఆదాయ, ఇతర సర్టిఫికెట్ ల జారీలో జాప్యం చేయవద్దని సూచించారు. కోర్టు కేసుల విషయమై చర్చించారు. ముస్తాబాద్ తహసీల్దార్ సమాచారం ఇవ్వకపోవడంతో మందలించారు. పూర్తి వివరాలతో తనను కలవాలని పేర్కొన్నారు. అనంతరం ప్రభుత్వ భూముల వివరాల సేకరణపై మాట్లాడారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, ఎస్డీ సీ గంగయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాంరెడ్డి, పర్యవేక్షకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా




వేములవాడ పురపాలక సంఘం భవనం

వేములవాడ, ఫిబ్రవరి 10 : వేములవాడ పురపాలక సంఘం ఉపాధ్యక్ష పదవికి ఈనెల 12వ తేదీన నిర్వహించాల్సిన ఎన్నికను వాయిదా వేస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. మున్సిపల్ వైస్ చైర్మన్ పదవికి మధు రాజేందర్ రాజీనామా చేయడంతో ఈనెల 12వ తేదీన పురకపాలక సంఘం పాలకవర్గం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి నూతన ఉపాధ్యక్షుడిని ఎన్నుకోవాలని నిర్ణయించారు. ఈ మేరకు ఉపాధ్యక్ష పదవి కోసం బీఆర్ఎస్‌కు చెందిన నాలుగో వార్డు కౌన్సిలర్ మారం కుమార్, ఇటీవల బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన 14వ వార్డు కౌన్సిలర్ బింగి మహేష్ పోటాపోటీగా ప్రయత్నాలు చేస్తున్నారు. 28 మంది సభ్యులు ఉన్న వేములవాడ పురపాలక సంఘం పాలకవర్గంలో 15 మంది సభ్యులు మద్దతు ఇచ్చిన కౌన్సిలర్ ఉపాధ్యక్షుడిగా గెలిచే అవకాశం ఉంది. బీఆర్ఎస్‌కు సాంకేతికంగా 16 మంది సభ్యుల మద్దతు ఉన్నా తదుపరి చోటు చేసుకున్న పరిణామాల కారణంగా ఆ పార్టీ బలం కొంత తగ్గిపోయింది. దీంతో తనకు మద్దతు ఇచ్చే వారితో కలిసి బీఆర్ఎస్‌కు చెందిన మారం కుమార్ క్యాంపు నిర్వహిస్తుండగా, ఎలాగైనా వైస్ చైర్మన్ పదవిని దక్కించుకోవాలన్న లక్ష్యంతో ఉన్న కాంగ్రెస్ పార్టీకి చెందిన బింగి మహేష్ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో వేములవాడ శాసనసభ్యుడు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎక్స్ అఫీషియో సభ్యుడి హోదాలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని నిర్ణయించుకోవడంతో ఈ ఎన్నిక ఆసక్తికరంగా మారింది. ఎన్నికకు సమయం సమీపిస్తున్న తరుణంలో అనూహ్య రీతిలో వైస్ చైర్మన్ ఎన్నికను వాయిదా వేస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. వేములవాడ పురపాలక సంఘం ఎక్స్ అఫీషియో సభ్యుడిని అయిన తనకు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల కారణంగా ఓటు హక్కు వినియోగించు కోవడం వీలు కావడం లేదని, ఈ కారణంగా వైస్ చైర్మన్ ఎన్నికను వాయిదా వేయాలంటూ ఆది శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో ప్రభుత్వ ప్రతిపాదన మేరకు వేములవాడ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ సి.పార్థసారథి పేరిట శనివారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియను నిలిపివేయాలని అందులో పేర్కొన్నారు.

అనూహ్య రీతిలో వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా పడడంతో ఇప్పటివరకు ఈ ఎన్నిక కోసం కౌన్సిలర్లకు నజరానల కోసం లక్షల రూపాయలు ఖర్చు చేసిన వాళ్లు లబో దిబోమంటున్నారు.

శేఖర్‌కు అంతర్జాతీయ అవార్డు



సిరిసిల్ల, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ ఫొటో గ్రాఫర్ ఎంసీ శేఖర్ మరో అంతర్జాతీయ అవార్డును సొంతం చేసుకున్నారు. జిల్లా కేంద్రానికి చెందిన సిగ్మా ఆకాడమీ ఆఫ్ ఫొటోగ్రఫీ చైర్మన్ శేఖర్‌కు శనివారం టర్కీ దేశానికి చెందిన ఫొటోగ్రఫీ క్లబ్ 2024 సంవత్సరానికి మాస్టర్ అవార్డును ప్రకటించింది. ప్రపంచంలోనే వివిధ ఫొటోగ్రఫీ సంస్థతో కలిపి ఫొటోగ్రఫీ రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్నందుకు అవార్డు లభించింది. ఎంసీ శేఖర్ కేంద్ర ప్రభుత్వం సాలార్జంగ్ మ్యూజియం, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖతో కలిసి జాతీయ, అంతర్జాతీయ ఫొటోగ్రఫీ వర్క్‌షాప్‌లను నిర్వహించారు. శేఖర్ ఇప్పటికే 113 దేశాలకు సంబంధించిన అవార్డులను అందుకున్నారు. పిక్టోరియల్ ఫొటోగ్రఫీలో విశేషమైన కృషి చేశారు. అవార్డు అందుకున్న శేఖర్‌ను సిరిసిల్ల ఫొటోగ్రాఫర్‌లు అభినందించారు.

ప్రభుత్వ విద్యార్థులపై నిర్లక్ష్యం సరికాదు

ముస్తాబాద్, ఫిబ్రవరి 10: ప్రభుత్వ విద్యార్థులపై నిర్లక్ష్యం సరికాదని ముస్తాబాద్ బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు ఎండీ నవాజ్ అన్నారు. మండలంలోని నామాపూర్ మోడల్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. మోడల్ పాఠశాలల విద్యార్థులు సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. పది రోజుల్లో మార్పు లేకపోతే మండల వ్యాప్తంగా ధర్నా చేస్తామని హెచ్చరించారు. గత ప్రభుత్వం అందించిన గోరుముద్ద కార్యక్రమాన్ని రద్దుచేయడంపై మండిపడ్డారు. పదోతరగతి విద్యార్థులకు స్నాక్స్ అందివ్వాలని డిమాండ్ చేశారు.పట్టణ అధ్యక్షుడు చిలువేరి ప్రశాంత్, నాయకులు భాను, అదిల్, అభి, శరత్, సునీల్, అజయ్, గుణ, నవీన్, ఆనంద్, రంజిత్, రతీశ్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 10 : సద్గురు సేవాలాల్ మహరాజ్ జయంతిని ఐచ్ఛిక సెలవు దినంగా ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి శనివారం సిరిసిల్ల పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో బంజారా సేవా సంఘం, లైవ్, సేవాలాల్ సోషల్ సర్వీస్ అసోసియేషన్, గోర్‌సేనా సంయుక్త ఆధ్వర్యంలో నాయకులు క్షీరాభిషేకం చేశారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గం ఇన్‌చార్జికి కృతజ్ఞతలు తెలిపారు. బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు గజన్‌లాల్‌నాయక్, లైవ్ జిల్లా అధ్యక్షుడు బానోత్ నరేష్‌నాయక్, సేవాలాల్ సోషల్ సర్వీస్ జిల్లా అధ్యక్షుడు గుగులోతు రవిలాల్‌నాయక్, గోర్ సేనా జిల్లా అధ్యక్షుడు భూక్య రాజునాయక్ పాల్గొన్నారు.

మేడిపల్లికి తరలిన బీజేపీ నాయకులు

ముస్తాబాద్, ఫిబ్రవరి 10 : ఎంపీ బండి సంజయ్ ఆధ్వర్యంలో తలపెట్టిన ప్రజాహిత ప్రారంభ యాత్రకు ముస్తాబాద్ మండల బీజేపీ అధ్యక్షుడు మెర్గు అంజాగౌడ్ ఆధ్వర్యంలో పలువురు బీజేపీ నాయకులు మెడిపల్లికి తరలివెళ్లారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు కుడుకల జనార్దన్‌యాదవ్, పెంజర్ల కళ్యాణ్, నాయకులు యెల్ల గిరి, మల్లారపు సంతోష్‌రెడ్డి, బాధ నరేశ్, శ్యాగ శ్రీను, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

'బడాబాబుల కొమ్ముకాస్తున్న మోదీ ప్రభుత్వం'

ముస్తాబాద్, ఫిబ్రవరి 10: బడాబాబుల కొమ్ము కాసే విధంగా నరేంద్రమోదీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎల్లారెడ్డి అన్నారు. ముస్తాబాద్ మండల కేంద్రంలోని రాజీవ్ కూడలిలో హమాలీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులతో కలిసి శనివారం పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎల్లారెడ్డి మాట్లాడుతూ రైతులు, కార్మికులు, అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు ఈనెల 16వ తేదీన నిర్వహించతలపెట్టిన బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సహాయక కార్యదర్శి రాజశేఖర్, హమాలీ సంఘం అధ్యక్షుడు పిట్ల రంగయ్య, జక్కుల యాదగిరి, మహిపాల్, రాజు కొన్నూరి రాజు సునుగూరి దేవయ్య కనుక రాజు బాబు ఉప్పలయ్య సంజూ ప్రవీణ్, నరేశ్, చిలుకల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

రేపు శివభక్త మార్కండేయస్వామి జయంత్యుత్సవాలు

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 10 : సిరిసిల్ల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 12న నిర్వహించే శివభక్త మార్కండేయ స్వామి జయంతి, శోభాయాత్ర నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళాచక్రపాణి అన్నారు. శనివారం సిరిసిల్ల పట్టణం పద్మశాలి సంఘంకార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శివభక్త మార్కండేయ స్వామి జయంత్యుత్సవాల కరపత్రాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళాచక్రపాణి, సిరిసిల్ల పద్మశాలి సంఘం అధ్యక్షుడు గోలి వెంకటరమణ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, మాజీ కౌన్సిలర్ ఆడెపు చంద్రకళ, పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు రవి, గాజుల బాలయ్య, ప్రధాన కార్యదర్శి సత్యం, సహాయ కార్యదర్శి రాపెల్లి ప్రవీన్‌కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శి ఎల్లప్ప, జిల్లా నాయకుడు ఎల్లప్ప, మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు కాముని వనిత, మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ,తారా, వెంకటేశం పాల్గొన్నారు.

అనుమానితులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలి

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 10: గ్రామాల్లో అనుమానితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై దాస సుధాకర్ పేర్కొన్నారు. పిల్లలను ఎత్తుకపోవడానికి వస్తున్నారని సోషల్‌మీడియాలో వస్తున్న సమాచారాన్ని నమ్మవద్దని తెలిపారు. అన్ని గ్రామాల్లో పోలీస్ పెట్రోలింగ్ నిరంతరం కొనసాగుతోందని పేర్కొన్నారు. అనుమానితులు కనిపిస్తే వారిపై దాడి చేయవద్దని సూచించారు.

మహాసభను విజయవంతం చేయాలి

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 10: హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించనున్న వడ్డెర మహసభను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సూర దేవరాజు పిలుపునిచ్చారు. శనివారం సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో విలేకరు సమావేశంలో మహసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవరాజు మాట్లాడుతూ వడ్డెరులు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలన్నారు. ఆదివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే వడ్డెర మహసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వడ్డెర ఓబన్న జేఏసీ జిల్లా అధ్యక్షుడు రమేష్‌గోగుల, రాష్ట్ర కార్మిక ప్రధాన కార్యదర్శి పిట్ల వెంకటేశం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు దండగుల తిరుపతి, జిల్లా గౌరవ అధ్యక్షుడు కొమ్ము రాజుల ఐలయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లంగుల బాలకృష్ణ, నియోజకవర్గం అధ్యక్షుడు ధారంగుల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దుర్గమ్మ ఆలయ వార్షికోత్సవం

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 10: ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని దుర్గమ్మ ఆలయ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో మంగళహారతలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. జడ్పీటీసీ లక్ష్మణ్‌రావు, ఎంపీపీ రేణుక, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆగయ్య ప్రముఖ వైద్యుడు సత్యనారాయణస్వామి, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు దుర్గమ్మను దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు కిషన్, రమేశ్, మల్లారెడ్డి, లింగారెడ్డి, బాల్‌రెడ్డి, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

వినికిడి సమస్యలతో ఉన్న విద్యార్థులకు పరీక్షలు

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 10: సిరిసిల్ల పట్టణంలోని సుందరయ్యనగర్ లోని భవిత సెంటర్‌లో శనివారం వినికిడి సమస్యలతో బాధపడుతున్న విద్యార్థులకు వీహేర్ ప్రైవేటు ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు చేశారు.30 మంది విద్యార్థులకు వినికిడి పరికరాలను అందించారు. డీఈవో రమేష్‌కుమార్, ఎంఈవో దూస రఘుపతి, జిల్లా కో-ఆర్డినేటర్ సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర విద్యావిజ్ఞాన మహాసభలను జయప్రదం చేయండి

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 10: ఖమ్మం పట్టణంలో ఆదివారం నుంచి నిర్వహించనున్న రాష్ట్ర విద్యావిజ్ఞాన మహసభలను జయప్రదం చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాతూరి మహేందర్‌రెడ్డి కోరారు. సిరిసిల్ల పట్టణంలో శనివారం తెలంగాణ ప్రోగెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ నుంచి బతుకమ్మ ఘాట్ వరకు బైక్‌ర్యాలీ నిర్వహించారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు భూపాల్‌రెడ్డి, రామ్‌నాథ్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ ఉమా బాలచందర్‌రాజు, పురుషోత్తం, హన్మాండ్లు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



ట్రోఫీని అందజేస్తున్న అతిథులు

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 10 : నిత్యం బాధ్యతలతో అలసిపోయే ఉద్యోగులకు క్రీడలతో మానసికోల్లాసం లభిస్తుందని జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణా రాఘవరెడ్డి అన్నారు. శనివారం సిరిసిల్ల పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బ్యాంకర్స్ ప్రీమియర్ లీగ్ ఫైనల్ పోటీలను ప్రారంభించారు. ఫైనల్ మ్యాచ్‌లో యూనియన్ బ్యాంక్ జట్టు విజయం సాధించింది. అనంతరం బహుమతుల ప్రదానోత్సవంలో జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడారు. యువత చెడు వ్యసనాల బారిన పడి బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్ కౌన్సిలర్ గెంట్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వైభవం.. సీతారాముల కల్యాణం



కల్యాణానికి హాజరైన ప్రముఖులు

తంగళ్లపల్లి, ఫిబ్రవరి 10: తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల శివారులోని రాములోని బండపై సీతారాముల కల్యాణోత్సవం కన్నుల పండువగా సాగింది. జిల్లాతోపాట సిద్దిపేట జిల్లా నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు. స్థానిక జడ్పీటీసీ పుర్మాణి మంజుల లింగారెడ్డి దంపతులు, ఎంపీపీ పడిగిల మానస రాజు దంపతులు, కాంగ్రెస్ సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, నాయకులు చీటి నర్సింగరావు, గుడూరి ప్రవీణ్, బొల్లి రాంమోహన్, ప్యాక్స్ చైర్మన్లు కొడూరు భాస్కర్‌గౌడ్, బండి దేవదాస్, వైస్ చైర్మన్లు శ్రీనివాస్‌రెడ్డి, రమణరెడ్డి, స్థానిక ఎంపీటీసీ చెన్నమనేని వెంకటరావు, మాజీ సర్పంచ్ మాట్ల మధు, దుబ్బాక రమేశ్, సతీష్‌రెడ్డి, కొమ్మటి రాజిరెడ్డి, పుసపెల్లి సరస్వతి రాంచంద్రం, అనిల్‌రెడ్డి, తిరుపతి రెడ్డి, బాలరాజ్ పాల్గొన్నారు.

ఇద్దరు జిల్లా అధికారుల బదిలీ

సిరిసిల్ల కలెక్టరేట్, ఫిబ్రవరి 10: జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారిగా పనిచేస్తున్న నక్క శ్రీనివాస్ మెట్‌పల్లి ఆర్డీవోగా బదిలీ అయ్యారు. కలెక్టరేట్‌లో భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్న బొద్దుల గంగయ్య నిర్మల్ జిల్లా భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా బదిలీ కాగా రాజన్న సిరిసిల్ల జిల్లా నూతన భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా ఆర్వీ రాధాబాయి నియామకమయ్యారు. కలెక్టర్ పర్యవేక్షకుడు ఎం. రమేష్‌ను కరీంనగర్ జిల్లాకు కేటాయించగా జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల తహసీల్దార్ ఏంఏ ఫరూఖ్‌ను సిరిసిల్ల జిల్లాకు కేటాయించారు.

ప్రజా సమస్యలపై దృష్టి సారించాలి

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 10: మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ ఆవిష్కరించిన శిలాఫలకాలను ధ్వంసం చేయడం సరి కాదని, వాటిని మానుకుని ప్రజల సమస్యలపై దృష్టి సారించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం నాయకులు, కార్యకర్తలతో కలిసి మాట్లాడారు. మండలంలోని రాజన్నపేటలో ఇటీవల మంత్రి ప్రభాకర్‌గౌడ్ ప్రగతి ప్రాంగణం శిలాఫలకాలను ఆవిష్కరిస్తే మింగుడు పడని కేటీఆర్ అనుచరులు ధ్వంసం చేశారని ఆరోపించారు. నాయకులు లక్ష్మారెడ్డి, గౌస్, లింగాగౌడ్, గిరిధర్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణమూర్తి, రాజేందర్, రాజునాయక్, రాజయ్య, బాబు, మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

దాడి చేసినవారిపై కేసు నమోదు చేయాలి

గంభీరావుపేట, ఫిబ్రవరి 10 : కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం అక్కాపూర్‌లో దళిత మహిళను వివస్త్రను చేసి, దాడి చేసిన వారిపై ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు దోసల చంద్రం డిమాండ్ చేశారు. గంభీరావుపేట మండల కేంద్రంలో శనివారం మాట్లాడారు. సమాజంలో దళితులపై నేటికీ చిన్నచూపు ఉందనడానికి ఈ సంఘటనే నిదర్శనమన్నారు. దాడి చేసిన వారు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలన్నారు. లేని పక్షంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. జిల్లా కార్యదర్శి దోసల ప్రేమ్‌కుమార్, మండల అధ్యక్షుడు లక్కం బాబు, పట్టణ అధ్యక్షుడు రాకేష్, నాయకులు ఉన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

రుద్రంగి, ఫిబ్రవరి 10: రుద్రంగి మండలం రూప్లా నాయక్ తండా శివారులోని గుగులోతు తిరుపతి గోధుమ పంటకు విద్యుత్ కంచె ఏర్పాటు చేశాడు. దీంతో హరిసింగ్ అనే రైతుకు చెందిన గేదె విద్యుత్ కంచెకు తగలడంతో విద్యుదాఘాతానికి గురైంది. దీంతో గేదె అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలిపారు. హరిదాస్ ఇచ్చిన ఫిర్యాదుతో తిరుపతిపై కెసు నమోదు చేసినట్లు ఎస్సై సిరిసిల్ల ఆశోక్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై అశోక్ మాట్లాడుతూ ఎవరైనా పంట పొలాలకు విద్యుత్ కంచెలను అమరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఫైర్ ఇంజన్‌తో ఆలయ గోపురాల శుద్ధి



ఆలయ గోపురాలు శుభ్రం చేస్తున్న సిబ్బంది

వేములవాడ, ఫిబ్రవరి 10 : మహాశివరాత్రి జాతర మహోత్సవాల నేపథ్యంలో వేములవాడ రాజరాజేశ్వర స్వామివారి దేవస్థానాన్ని ముస్తాబు చేస్తున్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి ప్రధాన ఆలయం గోపురాలు, ప్రాకారం, అనుబంధాలయాలు, వసతి గదులు ఇతర సముదాయాలకు కొత్తగా రంగులు వేసేందుకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో ఆలయ ప్రధాన గోపురంతోపాటు ప్రాకారాలను శనివారం ఫైర్ ఇంజన్ సహాయంతో శుద్ధి చేశారు. మహాశివరాత్రి జాతరకు నెల రోజుల వ్యవధి మాత్రమే ఉన్నందున ఏర్పాట్లు వేగవంతం చేశామని ఆలయ అధికారులు తెలిపారు.

ఆలయ ఏఈవోకు సమ్మె నోటీసు



వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

వేములవాడ, ఫిబ్రవరి 10: ఈనెల 10న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెకు సంబంధించి స్థానిక కార్మిక సంఘాల నాయకులు వేములవాడ రాజరాజేశ్వర స్వామివారి దేవస్థానం అధికారులకు నోటీసు అందజేశారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు నేతృత్వంలో కార్మికులు శనివారం ఆలయ ఏఈవో సంకేపల్లి హరి కిషన్‌ను కలిసి సమ్మె నోటీసు అందజేశారు. దేవస్థానంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను రెగ్యులరైజ్ చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కాంట్రాక్టు విధానం రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎల్ల దేవరాజ్, పండుగ పోచమ్మ పాల్గొన్నారు.

గడప గడపకు ప్రభుత్వ పథకాలను తీసుకెళ్లాలి

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 10: కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రానున్న పార్లమెంట్ ఎన్నికలను కఠోర దీక్షగా తీసుకోవాలని, ప్రభుత్వ పథకాలను గడపగడపకు తీసుకెళ్లాలని కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గం ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. శనివారం సిరిసిల్ల పట్టణం శివనగర్‌లోని ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ అధ్యక్షతన సిరిసిల్ల పట్టణ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని 39 వార్డుల అధ్యక్షులు ఎంపీ అభ్యర్థిగా భావించి పార్టీని గెలిపించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలను చూసి ఓర్వలేని బీఆర్ఎస్ నాయకులు కల్లు తాగిన కోతిలా మతి భ్రమించి అవాకులు చెవాకులు పేలుతున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో బీఆర్ఎస్ నాయకులకు దొంగతనాలకు అవకాశం లేకుండా పోయిందని ఆరోపించారు. 20 సంవత్సరాలుగా సిరిసిల్ల నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉన్న కేటీఆర్ నియోజవర్గంకు ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. టీపీసీసీ సభ్యుడు సంగీతం శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి మ్యాన ప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, పట్టణ అధ్యక్షుడు నక్క నర్సయ్య, మహిళా జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత, ప్రధాన కార్యదర్శి కల్లూరి చందన, పట్టణ అధ్యక్షురాలు వెల్ముల స్వరూప, మాజీ కౌన్సిలర్లు ఆడెపు చంద్రకళ, పత్తిపాక లక్ష్మీరాజం, రాగుల జగన్, సీనియర్ నాయకుడు గడ్డం నర్సయ్య, పద్మశాలి సంఘం అధ్యక్షుడు గోలి వెంకటరమణ పాల్గొన్నారు.



ఈదాలమ్మ బోనాలు

సిరిసిల్ల, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో ఈదాలమ్మ బోనాలను నిర్వహించారు. ఐదేళ్లకోసారి నిర్వహించే ఈదాలమ్మ పండుగను రజక సంఘం ఆధ్వర్యంలో శనివారం వైభవంగా కొనసాగాయి. డప్పు చప్పుళ్ల మధ్య మహిళలు బోనాలతో మానేరు తీరంలోని ఈదాలమ్మ గుడి వద్దకు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం



ముస్తాఫనగర్‌లో మాట్లాడుతున్న కేకే మహేందర్‌రెడ్డి

ముస్తాబాద్, ఫిబ్రవరి 10: కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని నామాపూర్‌లోని ఆయన నివాసంలో మండలంలోని పలు పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో విసిగిపోయారని ఆరోపించారు. కాంగ్రెస్‌కు రోజురోజుకు ప్రజల్లో ఆదరణ పెరుగుతోందన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గజ్జెల రాజు, ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్, కరుణాకర్, కొండం రాజిరెడ్డి, దశరథం, చందు, మోహన్‌రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట : గిరిజనులను నట్టేట ముంచింది బీఆర్ఎస్ పార్టీయేనని సిరిసిల్ల నియోజక వర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. గంభీరావుపేట మండలం ముస్తాఫనగర్‌లో సంత్ సేవాలాల్ సేవా సమితి జిల్లా కో కన్వీనర్, ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం అధ్యక్షుడు అజ్మీరా భాస్కర్‌నాయక్ తన అనుచరులు కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో శనివారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేకే మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవమైన సేవాలాల్ పండగను ప్రభుత్వం అధికారంగా నిర్వహించేందుకు నిర్ణయించిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని మాట ఇచ్చి మోసం చేసిందన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కృషి చేసేది కాంగ్రెస్ మాత్రమే నన్నారు. గిరిజనుల పోడు భూములకు ప్రభుత్వం త్వరలో పట్టాలివ్వనున్నట్టు వెల్లడించారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సంపూర్ణ మద్దతు తెలపడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్, జిల్లా ఉపాధ్యక్షుడు రామచంద్రారెడ్డి, జగదాంబతండ గ్రామ అధ్యక్షుడు విఠల్, దమ్మన్నపేట గ్రామ అధ్యక్షుడు బల రాంరెడ్డి, నాయకులు సాయిరెడ్డి, బాల్‌రెడ్డి పాల్గొనగా, కాంగ్రెస్‌లో చేరిన వారిలో వర్షన్, దర్సింగ్, చందు, శ్రీరాం, సురేష్ తదితరులు ఉన్నారు.

జర్నలిస్టుకు పరామర్శ

గంభీరావుపేట మండలం ముస్తాఫనగర్‌లో జర్నలిస్ట్ ముజాఫర్‌ను నియోజక వర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి శనివారం పరామర్శించారు. ముజాఫర్ తండ్రి అన్వర్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్, నాయకులు కొక్కు రాజం, అక్బర్, ప్రభాకర్, నాంపెల్లి తదితరులు ఉన్నారు.

పీవీకి భారతరత్నపై హర్షం

సిరిసిల్ల, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్నను ప్రకటించడంపై బీఆర్ఎస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఈదుల కంటి రత్నయ్య శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. తొలి తెలుగు ప్రధానిగా ఎన్నో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టారని కొనియాడారు.

రెండు ఇళ్లలో దొంగతనం

కోనరావుపేట, ఫిబ్రవరి 10: కోనరావుపేట మండలం నిమ్మపల్లిలో తాళం వేసి ఉన్న రెండు ఇళ్లలో దొంగలు నగదుతోపాటు బంగారు ఉంగరాన్ని ఎత్తుకెళ్లారు. నిమ్మపల్లికి చెందిన మొగిలోజి లక్ష్మీనారాయణ ఇంటికి తాళం వేసి అల్మాస్‌పూర్‌లో ఉన్న తమ్ముడి ఇంటికి వెళ్లాడు. దొంగలు తాళం పగలగొట్టి 50 వేల నగదు, బంగారు ఉంగరు ఎత్తుకెళ్లారు. చింతకుంట గంగవ్వ ఇంట్లో కూడా ఇదే విధంగా చోరీకి పాల్పడి రూ.2వేల నగదు ఎత్తుకెళ్లారు.విషయం తెలుసుకున్న చందుర్తి సీఐ కిరణ్ కుమార్, కోనరావుపేట ఎస్సై ఆంజనేయులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

తాళం వేసి ఉన్న ఇళ్లే లక్ష్యంగా చోరీలు

కోనరావుపేట, ఫిబ్రవరి 10: తాళం వేసి ఉన్న ఇళ్లను టార్గెట్‌చేస్తూ దొంగతనాలకు పాల్పడుతున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోనరావుపేట ఎస్సై అంజనేయులు అన్నారు. మండలంలోని నిమ్మపల్లిలో రక్షక దళాలను ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో యువత అనుమానిత వ్యక్తులపై దృష్టిపెట్టాలని, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలని అన్నారు. హెడ్ కానిస్టేబుల్ గంగయ్య ఉన్నారు.

ఘనంగా చలి బోనాల పండుగ

రుద్రంగి, ఫిబ్రవరి 10: రుద్రంగి మండల కేంద్రంలో గ్రామదేవత పోచమ్మకు చలిబోనాలు ప్రారంభమయ్యాయి. శనివారం విశ్వకర్మ సంఘం మహిళల ఆధ్వర్యంలో చలి బోనాలను ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ సంఘం మహిళలు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆదివారం నుంచి గ్రామంలోని మహిళలు చలి బోనాలు సమర్పించనున్నారు.

అనుమానాస్పద వ్యక్తిని పట్టుకున్న గ్రామస్థులు

తంగళ్లపల్లి, ఫిబ్రవరి 10: తంగళ్లపల్లి మండలం రాళ్లపేటలో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని గ్రామస్థులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. గ్రామస్థుల వివరాల ప్రకారం.. శనివారం సాయంత్రం రాళ్లపేటలో ఓ వ్యక్తి అనుమానాస్పాదంగా తిరుగుతుండడంతో అనుమానం వచ్చిన గ్రామస్థులు పట్టుకున్నారు. ప్రశ్నించగా తన పేరు రాజేందర్ అని కామరెడ్డి జిల్లా మాచరెడ్డి మండలంగా పేర్కొన్నట్లు వెల్లడించారు. అనంతరం పోలీస్‌లకు అప్పగించారు.

పరీక్షలంటే భయం వీడాలి

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 10: పరీక్షలంటే భయం వీడాలని మోటివేషనల్ స్పీకర్ ఎర్ర ప్రవీణ్‌కుమార్ కోరారు. సిరిసిల్ల పట్టణంలోని శివనగర్ కుసుమ రామయ్య జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం పదోతరగతి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల మార్గనిర్దేశంతో లక్ష్యాన్ని సాధించాలన్నారు. ప్రధానోపాధ్యాయుడు మోతీలాల్, ఉపాధ్యాయులు పాకాల శంకర్‌గౌడ్, మల్లారపు పురుషోత్తం, నారాయణ, కుమ్మరి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

యోగా శిబిరానికి స్పందన

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 10 : పతంజలి యోగా సమితి, భారత్ స్వాభిమాన్ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో శనివారం సిరిసిల్ల పట్టణం శివనగర్ తపోవన యోగ శిక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన యోగా ధ్యాన, ప్రాణాయామం ఉచిత శిబిరానికి స్పందన లభించింది. గురువు రితిదేవ్‌జీ శిక్షణ ఇచ్చారు. రమేష్, ఎలిగేటి కృష్ణ, సురేష్, రాజ్‌కుమార్, శ్రీనివాస్, రాజయ్య, రవి, భద్రాచలం, కనకయ్య, భూమేష్, రవి, శ్రీకాంత్, పూర్ణచందర్, భాస్కర్, రామస్వామి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కుక్కల దాడిలో దుప్పిల మృతి

వీర్నపల్లి, ఫిబ్రవరి 10 : వీర్నపల్లిలోని నీలగిరి ప్లానిటేషన్ వద్ద రెండు దుప్పిలపై వీధి కుక్కలు దాడి చేయడంతో అటవీ అధి కారులు, బేస్ క్యాంప్ సిబ్బంది, గ్రామస్థులు కుక్కలను చెదుర గొట్టారు. వెంటనే చికిత్స నిమిత్తం దుప్పిలను క్వార్టర్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాయి. కళేబరాలను అల్మాస్‌పూర్ ఆర్ఎఫ్ వద్ద దహనం చేశారు.

యువకుడి వైద్యానికి ఆర్థిక సహాయం

వేములవాడ టౌన్, ఫిబ్రవరి 10 : వేములవాడ మున్సిపల్ పరిధిలోని కొనాయపల్లి గ్రామానికి చెందిన గణేష్ అనే యువకుడు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మెరుగైన చికిత్స కోసం పెద్ద మొత్తంలో డబ్బులు చెల్లించాల్సి ఉండడంతో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మదు మహేష్, గొంగళ్ల రవి, తాళ్లపల్లి ప్రశాంత్ పొలాస రాజేందర్ తదితరులు ఉన్నారు.